సహనశీలి

ముద్దంశెట్టి హనుమంతరావు

పైన చిన్ని వర్షపు జల్లు. . . !
ఈదురుగాలి వీస్తోంది. . . .

ప్రసాదరావు చుట్ట కాల్చుకుంటూ, వాలు కుర్చీలో కూచుని, ఓసారి తనజీవితాన్ని సంక్షిప్తంగా పునఃపరిశీలన చేసుకుంటున్నాడు.

అతనికి లేక లేక ఒక్కగా నొక్క కొడుకు పుట్టాడు. వంశోద్ధారకుడు ఉద్భవించాడన్న ఆనందం, ప్రసాదరావు దంపతులను వుక్కిరి బిక్కిరి చేసింది. ఆ ఆనందంతోనే అల్లారుముద్దుగా పెంచుకొచ్చారు. 'మోహనరావు' అని నామకరణం చేశారు.

మోహన్‌రావు పదేళ్ళవాడుగా వున్నప్పుడే, ప్రసాదరావు ఉద్యోగంనుండి రిటైరై, విజయనగరంలో మకాం పెట్టాడు. మోహన్‌రావు అక్కడే చదువు సాగించాడు. స్కూలుఫైనల్ చదువుతుండగా అతని తల్లి మరణించింది. తల్లిని పోగొట్టుకున్న మోహనరావు వ్యథ యెలావున్నా, భార్యను పోగొట్టుకున్న ప్రసాదరావు ఆవేదన వర్ణనాతీతం. ఈ వృద్ధాప్యపు ప్రారంభదశలో, తను ఒంటరి జీవితం గడపవల్సివస్తుందని అతను యేనాడూ అనుకోలేదు. జీవితంలో తనకింకా తోడెవ్వరూ లేరనుకున్నాడు. అతనిలో ఒకవిధమైన నిరాశ, నిర్లిప్తత నిండుకున్నాయి.

అవుతేనేం—యింత నిరాశలోనూ అతనికి ఒక్కటే ఆశారేఖ అగుపిస్తుంది. అదే మోహన్‌రావు. వాడి జీవితం ఆనందమయంగా చెయ్యాలనీ, అతణ్ణి ఉన్నతస్థాయికి తీసుకురావాలనీ, ఒక ఆశయం పెట్టుకున్నాడు. ఈ ఆశయమే అతనిలో ఆశను, ఆనందాన్ని మొలకెత్తించింది. ఇప్పుడు మోహన్ తల్లిలేనివాడుకాడు. తల్లీ,తండ్రీఅతనికిప్పుడు ప్రసాదరావే. ముద్దు, మురిపాలతో అబ్బాయిని పెంచుకొస్తున్నాడు. ఇంటరు పూర్తయ్యాక, వాణ్ణి యింజనీరు చెయ్యాలనిపించింది. వెంటనే మద్రాసు తీసుకుపోయి, యింజనీరింగ్ కాలేజీలో చేర్చాడు. తన ఆస్తి అంతా వెచ్చించయినా సరే, కొడుకుని వున్నత స్థాయికి తీసుకు రావాలనే అతని వాంఛితం. అదే అతని ధ్యేయం!

మొదట్లో మోహన్‌రావు చాలా మంచివాడే. కాని, పరిసరాల ప్రాభవం కూడా మనిషిలో కొన్ని మార్పులు తెస్తుంటుంది. మద్రాసు వెళ్ళిన రెండో సంవత్సరంలో, కొడుకులో యేదో మార్పు వచ్చిందని, ప్రసాదరావు చూచాయగా అభిప్రాయపడ్డాడు. ఇటీవల ప్రతినెలా అదనంగా కొంత డబ్బు పంపిమంటూ, ఉత్తరాలవర్షం కురిపిస్తున్నాడు మోహన్‌రావు. ఇదే అవ్యక్తంగా ఒక కారణమయ్యింది, ప్రసాదరావు అలా అభిప్రాయపడ్డానికి. ఈ అభిప్రాయం కలిగినప్పుడంతా అనుకుంటుంటాడు, తను వాణ్ణి మద్రాసులో చదువుకి పెట్టడంలోనే పొరపాటు చేశాడేమోనని; విశాఖలో మెడిసిన్ చదివించితే బాగుండేదేమోనని కూడా అనుకుంటుండేవాడు. కాని, తరుణం మించిపోయింది. తాను డబ్బుకి యెక్కడ యిబ్బంది పడతాడోనని ఉత్తరం వచ్చినప్పుడంతా డబ్బు పంపుతూనే వున్నాడు. అసలే మన్నితహృదయుడు ప్రసాదరావు. పైగా, లేక లేక పుట్టిన గారాబు కొడుకు మోహన్. ఈ అనుబంధమే అతణ్ణి ప్రోత్సహిస్తుండేది.

అలోజే మోహన్ దగ్గర్నుంచి టెలిగ్రామ్ రావడం, ప్రసాదరావుని యింత ఆలోచనలో ముంచింది. అర్జంటుగా నూరు రూపాయిలు పంపమన్నాడు. వాడి అవసరాలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయా? అన్న సందిగ్ధంలోపడ్డాడు ప్రసాదరావు. ఏవిటీ అవసరాలు? ఇంతకీ శ్రద్ధగా చదువుతున్నాడా? లేక యేమన్నా చెడుత్రోవలు పట్టాడా ? . . . .ఈ ఆలోచన వచ్చేసరికి ప్రసాదరావుకి ముచ్చెమటలు పోశాయి. కాదు. . . .అలా అయ్యుండదు. . . . అని మళ్ళీ తనలో తనే సమర్థించుకున్నాడు. తన ఆశయం తప్పకుండా నెరవేరుతుంది. . . .తన శ్రమ ఫలిస్తుంది. . . .బలవంతాన ఆ భావన తెచ్చుకున్నాడు. కీడెంచడం యిష్టంలేక.

మరుసటిరోజు మామూలు ధోరణిలోనే నూరు రూపాయిలు మనియార్డరుచేసి ఓ ఉత్తరం రాశాడు. ఆ ఉత్తరం అసాంతం ఒక్కటిగిని చదివితే సౌమ్యంగానే వుంది. కాని, కాస్తంత యింగితం వున్నవాడికి ఆత్మాభిమానం వున్నవాడికి, అక్కడక్కడ చరుక్కుమనిపిస్తుంది. మోహన్ తప్పకుండా ఆ ఉత్తరాన్ని అర్థం చేసుకుంటాడనే భావించాడు ప్రసాదరావు.

మోహన్‌మీద ప్రసాదరావు యెన్నో ఆశలు పెట్టుకున్నాడు. తనకొడుకు తనవంశానికే పేరు తీసుకురావాలనీ, వాణ్ణి ఆ స్థాయికి తీసుకువెళ్ళే బాధ్యత తనమీద వుందనీ, భావించాడు. మోహన్ ఆఫీసరు రాంక్‌లో ఒకరోజు తనకి కనిపిస్తాడన్న ఆకాంక్ష అతనిలో దృఢంగా వుంది.

కాని, మానవుడు తలచింది యెప్పుడూ నిర్విఘ్నంగా జరగదు. అది ఒక విధమైన శాపమో, యేమో మరి!

ప్రసాదరావు డబ్బు పంపిన పదిరోజులకు మోహన్ దగ్గర్నించి మరో ఉత్తరం వచ్చింది. తను వస్తున్నట్టుగా రాశాడు.

కొడుకు వస్తున్నందుకు అమితానందం పొందాడు ప్రసాదరావు. కాని, అదే సమయంలో ఓ విధమైన అసంతృప్తి కూడా ఉద్భవించింది. కాలేజీకి యిప్పుడేమీ శలవులు లేవుగదా, యెందుకు వస్తున్నాడా అన్నదే అతని అసంతృప్తికి కారణం. . .అదే అనుమానానికి దారితీసింది. అదే ప్రసాదరావుని బాగా పీడించింది. అవుతే తన అనుమానాన్ని బాహ్యంగా యే స్నేహితులతోనూ వ్యక్తం చేసుకోలేకపోయాడు.

* * *

వస్తానన్న రోజుకి సరిగ్గా మోహన్‌రావు వచ్చాడు. రావడం ఒంటరిగా కాదు. ప్రక్కనే ఓ అమ్మాయి వుండటంచూసి, మొదట్లో ప్రసాదరావు దిగ్భ్రమ జెందినా, క్రమంగా తట్టుకుని మందహాసం చేశాడు. అతని హృదయాంతరాళంలో అగ్నిజ్వాలలు వుజ్వలంగా రేగుతున్నా, పెదాలపై ప్రయత్న పూర్వకంగా చిరునవ్వు తెచ్చుకోవడం అతనికి క్రొత్తకాదు.

"మా నాన్నగారికి నమస్కారం చెయ్యి సరళా!" అన్నాడు మోహన్ ప్రియురాలివేపు మందహాసంతో చూస్తూ. అతడి మాటలు ప్రసాదరావు గుండెల్లోంచి బాణాల్లా దూసుకుపోయాయి. కొడుకువేపు, ఆ అమ్మాయివేపు, వింతగా, అయోమయంగా చూశాడు.

"ఏవిట్రా యిది?" యెంతో ప్రయత్నంమీద, సౌమ్యంగా అన్నాడు.

మోహన్ తడబడలేదు. భయపడలేదు. బిడియపడలేదు. అతని పెదాలపై చిరునవ్వు మాత్రం క్షణంసేపు మాయమయ్యింది. అంతే!

"క్షమించండి నాన్నా! మీకు తెలియజెయ్యకుండా, స్వతంత్రించి నా సహచరిణిని నేను యెన్నుకున్నాను. నా కోరిక మీరు ఎన్నడూ కాదనలేదు. ఈనాడు కూడా నా హృదయానికి ఘాతం తగుల్తుందని అనుకోను. . . .అందుకే వున్న విషయాన్ని దాపరికం లేకుండా విజ్ఞప్తి చేశాను. మా యిరువురి మనసులు కలిశాయి. మీ ఆశీర్వచనంకోసం అభ్యర్థిస్తున్నాం. . . ." అన్నాడు సవినయంగా.

సరళ వంగి మామగారికి నమస్కరించింది. ప్రసాదరావు యాంత్రికంగా ఆమెను దీవించకుండా వుండలేకపోయాడు. కొడుకు చేసినపని అసమంజసంగావుండి, హృదయానికి ఘాతం కలిగించినా, అందరిలా వుద్రిక్తుడై, నోరు పారేసుకోవడం, వాళ్ళని అసహ్యించుకోవడం, ప్రసాదరావుకి చాతనయ్యింది కాదు. అదే అతనిలోవున్న ప్రత్యేకత.

"లోపలికి తీసుకువెళ్ళు. . . ." ముక్తసరిగా ఈ మాట మాత్రం అనగలిగాడు. అది కూడా గంభీరంగా, సౌమ్యంగా వుంది.

ప్రసాదరావు మనస్తత్వాన్ని ప్రప్రథమంగా చవిచూస్తున్న సరళ, నిజంగా విస్తుపోయింది. తన మామగారు యెంత సహృదయులు ?. . . . అనుకుంది.

"పద సరళా! మా నాన్నగారు నా అభిమతాన్ని యేనాడూ కొట్టిపారేయరని చెప్పానుగా!" మందహాసంతో అంటూ ముందుకు సాగాడు. సరళ అతణ్ణి అనుసరించింది.

ప్రసాదరావు మొదలు తెగిన వృక్షంలా కూలబడిపోయాడు. రక్తప్రవాహం స్తంభించిపోయినట్టుగా భావించాడు. మెదడులో శైత్యం ధీ కొట్టుకుంటున్నాయి. ఏవిటి, వీడు చేసిన నిర్వాకం ? వాడి భవిష్యత్తుపై తను యెన్ని ఆశలు పెట్టుకున్నాడో, వాడికి తెలుసునే. తెలిసి కూడా యిప్పుడిలా చదువుకి అంతరాయం కలిగించుకుని, ఆ అమ్మాయిని వెంటబెట్టుకు రావడమేవిటి? ఈ పరిస్థితుల్లో యింక వీడు చదివేదేవిటి? తను నిర్మించుకున్న ఊహాసౌధాలు కూలిపోవాల్సిందేనా, తన ఆశలన్నీ అడుగంటవల్సిందేనా, ఇప్పుడు తన కర్తవ్యం యేవిటి?. . . .ఈ విధంగా రక రకాల ఆలోచనలతో అతని బుర్ర వేడెక్కిందిగాని, ప్రస్తుతం ఆలోచించవల్సిన మార్గమేవిటో వూహకి తట్టలేదు. గట్టిగా కేకలు వేయడంవల్ల, ఉద్రేకం తెచ్చుకోవడంవల్ల, ఫలితం యేమీ వుండదని అతను యేనాడో తెలుసుకున్నాడు గాబట్టి, మార్గాంతరం యోచించాల్సి వచ్చింది.

మిట్ట మధ్యాహ్నం వేళ. . . .

అప్పుడే ప్రసాదరావు, మోహన్‌రావు భోజనాలు ముగించారు. సరళ వంటగది ద్వారం దగ్గర నుంచుంది.

43-వ పేజీ చూడండి

సహనశీలి

17–వ పేజీ తరువాయి

"ఒరేయ్ మోహన్! నీతో కొంచెం మాట్లాడాలి. వీలు చూసుకొని నా గదికి రా. . . ." అని చెప్తూ పోయాడు ప్రసాదరావు.

ఆ మాటలువిన్న సరళ గుండెలు నీరయ్యాయి. ఆమెలో ఓ విధమైన భయం ప్రవేశించింది. భర్తనెనకాలే నడిచి, "ఏమిటండీ, మీ నాన్నగారు మాట్లాడాలంటున్నారు? నాకు యెందుకో భయంగా వుంది" అంది మెల్లగా రహస్యం చెప్తున్న దానిలా.

మోహన్ మాత్రం చెక్కు చెదరలేదు. "అదిగో నేను చెప్పానుగా, నువ్వు వట్టి పిరికిదానివని. నీకు తెలీదు సరళా! మా నాన్నగారిలాంటి సహృదయులు, సౌమ్యులు మరొకరు జన్మించాలేగాని, ప్రస్తుతం ఈ విశ్వంలో యెవరూ లేరేమో ననిపిస్తుంది. మనం వచ్చి కొద్ది గంటలే అయినా, "నువ్వు ఆయన మనస్తత్వాన్ని ఆకళింపు చేసుకుంటావనుకున్నాను" నవ్వుతూ అన్నాడు.

"ఆయన మనస్తత్వం అర్థం చేసుకోక కాదండీ! ఆయన నిర్లిప్తత, గంభీరత చూస్తే నాకు యెందుకో భయంగావుంది. అగ్నిపర్వతం యెప్పుడు ప్రజ్వలవుతుందో యెలా చెప్పలేమో, యిటువంటి మనుషుల మనస్తత్వమూ అలానే చప్పున గ్రహించలేం" తన మనసులో అణగివున్న అనుమానాన్ని వెల్లడి చేసింది సరళ.

"నీ ఉపమానం బాగానేవుందిగాని, మా నాన్న విషయంలో నువ్వు పొరబడుతున్నావనే చెప్పాలి. ఆయన సంగతి నీకు బాగా తెలీదు. శాంత స్వరూపుడు. పైగా నేనంటే పంచప్రాణాలు. అందుకే, మనం, అంటే నేను ఆడిందంతా ఆటగా వుంది. నువ్వేమీ ఆదోహసడి, అధైర్యం పెంచుకోకు. . . వస్తానుండు" అంటూ తండ్రివున్న గదిలోనికి త్రోవ తీశాడు మోహన్. సరళ భారంగా అడుగులు వేసుకుంటూ, వంట గదివేపు నడిచింది.

"కూచో" అన్నాడు ప్రసాదరావు గంభీరంగా.

మోహన్‌రావు యాంత్రికంగా తండ్రి యెదురుగావున్న కుర్చీలో కూలబడ్డాడు.

కాస్సేపు యిద్దరి మధ్య, మౌనం స్థావరం యేర్పర్చుకుంది.

"నీ చదువు యెలా సాగుతుందోయ్?" ప్రశ్నించాడు ప్రసాదరావు.

మోహన్ చప్పున జవాబియ్యలేదు. ఇంత ధైర్యంగల మనిషి, యేం చెప్పడమా అని తికమక పడ్డాడు.

"మాట్లాడవేంరా?" మళ్ళీ అన్నాడు ప్రసాదరావు. ఆ గొంతులో అధికారంలేదు. . . .కోపం అంతకంటే లేదు.

"నాకింక చదవాలని లేదు నాన్నా!" అన్నాడు మోహన్‌రావు తలదించుకుంటూ.

ప్రసాదరావు తలపై పిడుగు పడినట్టయ్యింది. తను యేమిటి వింటున్నాడు? అన్న కలవరపాటుతో, కాస్సేపు మాట్లాడలేకపోయాడు. అతని కనుబొమలు అప్రయత్నంగా ముడిపడ్డాయి. ఫాలభాగం స్వేదంతో నిండిపోయింది.

"ఏమిట్రా నువ్వంటున్నది? చదవాలన్న ఆసక్తి లేకపోవడమేమిటి? ఎందులో నీకు లోటు కలిగింది? నువ్వు కోరినప్పుడంతా డబ్బు పంపిస్తున్నానే. ఎందుకు? నీకు అసంతృప్తి కలిగించడం నాకు యిష్టంలేదు. నిన్ను ప్రయోజకుణ్ణి చేయాలనే నా తాపత్రయమంతాను. బి. ఇ. పూర్తవుతే, నువ్వు ఆఫీసరు హోదాకి పోతావని యెంత ఆశతో వున్నానో నీకేం తెలుసు? నా ఆశలన్నీ చెదరగొడుతున్నావా? ఇన్నేళ్ళ శ్రమా వృథా చేసుకుంటున్నావా? ఆ అమ్మాయిని ప్రేమించావని, నేను విన్నేమీ అనను. కాని, అంతకంటె ముఖ్యమైనది నీ చదువన్న విషయం విస్మరిస్తున్నావు. ఆమెను నువ్వు పెళ్ళి చేసుకున్నా, నాకు అభ్యంతరం వుండదు. నీ ఆనందంకంటె నాకు కావల్సింది యేముంది గనుక. కాని, నా ఆశయం నెరవేరాలి. నువ్వు చదువుకుని ప్రయోజకుడి వవ్వాలి. నేను నిర్మించుకున్న వూహా సౌధాలు నిజం కావాలి. . . .అదే నా వాంఛ" సౌమ్యంగా, చిన్న ఉపన్యాసం యిచ్చాడు. అతని గొంతులో బాధ ధ్వనించింది.

తండ్రి సహనం, మోహన్‌రావుకి తెలియందేమీ కాదు. తను చేసిన తప్పుకి ఆయన చిందులు త్రొక్కడంలేదు సరిగదా! సౌమ్యంగా చెప్తున్నారు. అవుతే యేం లాభం? తనకి చదువుకోవాలన్న ఆసక్తి లేదు. సరళను విడిచి ఒక్క క్షణం వుండలేడు. పుస్తకం విప్పితే చాలు, సరళే లీలగా అగుపిస్తుంటుంది. ఆమె ప్రేమలో తను పూర్తిగా యిరుక్కున్నాడు. ఇంక, తను చదివేదేమిటి? తన భావం యెలా వ్యక్తం చెయ్యడం ? . . .అయినా తప్పదు.

"చదువుమీదికి ధ్యాస పోవడంలేదు నాన్నా! ఏంచెయ్యను?" అని మాత్రమే అనగలిగాడు.

ప్రసాదరావు హతాశుడైపోయాడు. కొడుకు, ఆ అమ్మాయి ప్రేమలో కొట్టుమిట్టాడుతూ చదువులో ఆసక్తి కనబర్చలేకండా వున్నాడన్న విషయం గ్రహించడానికి అతనికి అట్టే సమయం పట్టలేదు. ఇక తను బలవంతం చేసినా, ఫలితం మాత్రం శూన్యం. వాడింక చదువు సాగించలేడు. తన స్వప్నం ఒక రూపానికిరాదు. తన ఆశయం నెరవేరదు. వాడు ప్రథమంలోనే తప్పుడటుగు వేశాడు. ఆ అడుగును యింక వెనక్కి తీసుకోలేడు. తీసుకున్నా, ప్రమాదం తథ్యం. అప్పుడు యెవరికీ ఆనందం లభ్యంకాదు. ఇంతకీ, కొడుకుని ప్రయోజకుణ్ణి చేశాడన్న మాట దక్కించుకునేందుకు తనకి అదృష్టంలేదు.

ఏనాడూ కోపం యెరుగని ప్రసాదరావుకి, ఆ రోజు కూడా కోపం రాలేదు. బాధ మాత్రం గుండెల్ని రగిల్చేసింది. కళ్ళు చెమ్మగిల్లాయి. తండ్రి ఆవేదన అర్థం చేసుకోలేకపోయాడు మోహన్. అతడు ప్రేమికుడు. ఆ ప్రేమ పిచ్చిలో, ఆ ఆనందంలో మరొకరి ఆవేదన అర్థంకాకపోవడం సహజం. మౌనంగా నుంచున్నాడు మోహన్.

"సరేలేరా! నీకు యిష్టం లేనిది, నేనేం చెయ్యగలను? నిన్ను వున్నతస్థాయికి తీసుకుపోవాలని నేను ప్రయత్నించాను. కాని నా ప్రయత్నం సఫలీకృతం కాలేదు. అది నా దురదృష్టమో, నీ దురదృష్టమో యెవ్వరూ చెప్పలేరు. వెళ్ళిక. . . .నీ ఆనందవాహినికి ఆనకట్ట కట్టడం నాకు యిష్టంలేదు. మీ యిరువురికీ దైవ సాన్నిధ్యంలో వివాహం యేర్పాటు చేస్తాను" అన్నాడు మెల్లగా.

మోహన్‌రావు ఆనందంతో వుక్కిరి బిక్కిరయ్యాడు. అసలు ఆ ప్రయత్నమే అతనిలోలేదు. బాధంటే యేమిటో అనుభవించని వాడికి, యితరుల బాధ యెలా తెలుస్తుంది?

"మీరు చాలా మంచివారు నాన్నా!" ఉత్సాహంగా అంటూ, సరళకి ఈ శుభవార్త అందించాలన్న ఆతృతతో గది బైటికి నడిచాడు.

ప్రసాదరావు కుర్చీలో వెనక్కి చేరబడిపోయాడు. అతనికి నడుం విరిగిపోయినట్టయ్యింది. తను జీవితంలో యెవరికీ అన్యాయం చెయ్యలేదు. అయినా సరే, తను చేసే ప్రతి ప్రయత్నమూ విఫలమవ్వడానికి కారణం యేమిటి? విధి వైపరీత్యమే!

ప్రసాదరావు మళ్ళీ ఆలోచనకు గురిఅయ్యాడు. మోహన్ ఈ విధంగా తయారవ్వడానికి, వాడి భవిష్యత్తు నాశనమవ్వడానికి బాధ్యులెవరు? తనా? మోహనా? లేక సరళా? అతని కళ్లెదుట ఈ ప్రశ్నలు వికృతరూపంలో నిల్చున్నాయి. అసలు యెవరు బాధ్యులు? సరళ యేవిధంగానూ బాధ్యురాలుకాదనిపించింది. ఆమెను తన ప్రేమ వలలోకి లాగినవాడు మోహన్. పాపం, ఆమె అసహాయురాలు. అమాయకురాలు. ప్రేమ మైకంలో వచ్చిపడింది. అందులో ఆమె తప్పేముంది ? . . . .అవుతే వాడి తప్పా?. . . .వాడు యువకుడు. . . .మొదట్నుంచి జల్సాగా కాలం గడుపుకొచ్చాడు. తన కళ్ళముందు వున్నంతకాలం ఫరవాలేకపోయింది. తనకి దూరం పోయాడు. . . .వాడేం చేస్తున్నదీ, తను చూళ్లేడు గదా! జల్సాలు అధికమయ్యాయి. ఈ జల్సాలో చదువు విస్మరించి, సరసాలు ప్రారంభించాడు. వాడి తప్పేముంది? కష్టం, బాధ, లేమి, అంటే వాడికి నిర్వచనం తెలీదు. డబ్బు లేకపోతే మనిషి యెంతగా కృంగిపోతాడో, ఒక్క క్షణం కూడా ఆ అనుభూతిని అనుభవించలేదు వాడు. పాతిక రూపాయలు చేతిలో వుండగానే, డబ్బు పంపమని టెలిగ్రామ్ యివ్వడమే వాడి పని. ఇక వాడికి డబ్బు విలువగాని, లేమి వికృత రూపంగాని యెలా తెలుస్తాయి? అందుకే ప్రేమలో పడ్డాడు. అదే జీవిత మాధుర్యమని నమ్మాడు. సరళ అందాన్ని చూసి చదువు విస్మరించాడంటే, వాడి తప్పుకాదు. . .పైసా చేతిలోవుండి, ప్రక్కను చక్కని చుక్కవుంటే వాడింక యేం చదువుతాడు?

'మరవుతే 'తప్పు' యెవరిది?' అని మళ్ళీ తనలో తనే ప్రశ్నించుకున్నాడు ప్రసాదరావు. తప్పు తనదేనా? కోరినప్పుడంతా డబ్బు పంపించి, అతి గారాబంగా చూసుకొచ్చి, వాడి జల్సా తిరుగుళ్లకు దోహదమిచ్చింది తనేనా! వాడు చెడిపోవడానికి కారకుడు తనేనా? తను అంత గారాబంగా చూడకండావుంటే బాగుపడేవాడేమో! అయినా లేక లేక పుట్టినవాడు, తల్లిలేనివాడని ప్రేమతో చూడ్డం తన తప్పా? తన వాత్సల్యాన్ని వాడు అర్థం చేసుకోపోతే, తనదా తప్పు?. . . .ఎలాగవుతేనేం, యెవరి తప్పవుతేనేం—వాడి భవిష్యత్తు పాడయ్యింది. తన ఆశయం అడుగంటింది. తనలానే వాడూ యే గుమస్తాగిరీయో వెలిగించవల్సిందే. తలచింది ఒకాటే, జరిగింది ఒకాటే అయ్యింది. వాడి నుదుట అంతే రాసిపెట్టివుంది

తెలుగు పత్రికలన్నిటిలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అధికమైనది

మీ అందానికి మంచిదారి

మీ జీవిత విజయాలకు అందం అవుసరం. ఎండవేడికి యింకా యితరకారణాలవల్ల ముఖం క్రమేపి నల్లబడి, ముదిరూపువస్తుంది. గ్లోరియా అనేద్రవముయొక్క అద్భుతసౌందర్య పోషకశక్తి మీ ముఖంలోని అసహ్యమయిన ముదిరూపును పోగొట్టి ఆకర్షణీయమయిన లేతదనాన్ని తెస్తుంది. మీ అందం దినాదినాభివృద్ధి అవడానికి నెలకు అధమం కొన్నిసార్లు అయినా గ్లోరియా అనే సౌందర్య పోషక ద్రవాన్ని వాడండి. ముఖంమీద మొటిమలను పాటి మచ్చలను, ముడతలను, నమ్మకంగా పోగొట్టి ముఖాన్ని తెలుపుచేసి, కాంతిని, అందాన్ని తెచ్చును. మొదటి పూతకే మీకు ఆశ్చర్యాన్ని కలిగించే అందాన్నియిస్తుంది. ఒకసారి వాడి చూస్తే మీరెప్పుడూ విడువరు. అన్నిషాపులలోదొరకును.

జనితా ప్రొడక్ట్సు - ఏలూరు. (ఆంధ్ర)

దుర్గా షాపెప

ఆంధ్రా కాఫీ రకములు

గోల్డెన్ బ్లెండు — హోటల్సు బ్లెండు

పాప్యులర్ బ్లెండు — రెడ్ లేబుల్ కాఫీ

ప్రశస్తమైన కాఫీ పొడరు.



ఆంధ్రా కాఫీ యిండస్ట్రీ.

హెడ్డాఫీసు :- గుంటూరు - 2.

బ్రాంచీలు:- పట్నంబజారు, బ్రాడీపేట (గుంటూరు)

బాపట్ల, సత్తెనపల్లి, నర్సరావుపేట & హైద్రాబాద్-20.

సహనశీలి

గానోను. లేకపోతే, యిలా యెందుకు జరుగుతుంది. అనుకుంటూ నిస్పృహతో నిట్టూర్చాడు.

తమ పెళ్ళి విషయం, ప్రియుని ద్వారా విన్న సరళ మురిసిపోయింది. ఆమె హృదయం పురివిప్పిన వన మయూరంమల్లే నాట్యమాడింది. ముసలాయన తమ వివాహానికి అసమ్మతిని తెలియజేస్తాడేమో నన్న ఆమె అంతర్గత భీతి పటాపంచలయింది.

"ఎలాగైనా, మీనాన్నగారు చాలా మంచివారండీ" అంది.

"నేను మొదటే చెప్పానుగా? నిజంగా మనం చాలా అదృష్టవంతులం" అన్నాడు మోహన్.

* * *

మోహన్, సరళల వివాహం దైవసాన్నిధ్యంలో స్వయంగా జరిపించాడు, ప్రసాదరావు. కొద్దిపాటి బంధువులు వచ్చారు వివాహానికి. మోహన్, సరళల్ని చూసి, అంతా యీడూ, జోడూ బావుం దన్నారు. మోహన్ చదువు ఆగిపోయినందుకు యెవరూ యెక్కువగా బాధపడలేదు. "ఇంత వరకైనా చదివాడు. . . .సంతోషం" అన్నట్టుగా అందరూ అభిప్రాయం వెలిబుచ్చారు. కాని ప్రసాదరావు మనోవేదన యెవరికీ తెలీదు. అతని సహనాన్ని యెవరూ గుర్తించరు.

కొడుకుమనసుకి కష్టం కలిగించడం ప్రసాదరావుకి యెప్పుడూ మనస్కరించదు. అందుకే అతడు చదువు చాలించినా, బాధ పడ్డాడేగాని, పుద్రేకం తెచ్చుకోలేదు. ప్రేమలోపడి ప్రియురాల్ని వెంటబెట్టుకువస్తే పెళ్ళి చేశాడేగాని, తిరస్కరించలేదు. అటువంటి సహనశీలి ప్రసాదరావు. ఇప్పుడు ఒక్క బాధ్యతే అతని తలమీదుంది......కొడుక్కి వుద్యోగం వేయించడం!

ఎంతో ప్రయత్నమ్మీద రైల్వేలో కమర్షియల్ క్లార్కుగా వుద్యోగం వేయించి, విజయనగరంలోనే పోస్టింగ్ చేయించాడు మోహనరావును. తండ్రిగా తన బాధ్యత తీర్చుకున్నాననుకొన్నాడు. కాని, అతనిలో తృప్తిలేదు. ఉన్న బాధను యెవరూ అర్థం చేసుకోరు....

మోహన్‌రావు ఉద్యోగంలో చేరాడు. మొట్ట మొదటిరోజు ఉత్సాహంగా ఉద్యోగానికివెళ్ళి, సాయంత్రం ఉత్సాహంగానే తిరిగి వచ్చాడు. ఆనాడు తిరిగి వస్తున్న కొడుకును చూసి ప్రసాదరావు అనుభవించిన వ్యధ వర్ణనాతీతం! టిప్‌టాప్‌గా తయారై, కారులోనో, మోటారు సైకిలోనో యింటికి తిరిగి రావల్సిన మోహన్ సామాన్యుడిగా కాలినడకను తిరిగి వచ్చాడు. ప్రసాదరావు గుండెలు కలచివేసినై. కళ్ళు నీళ్ళ పర్యంతమయ్యాయి.

"ఏమిటినాన్నా! కన్నీరు పెట్టుకుంటున్నారు?" ఆశ్చర్యంగా అడిగాడు లోపలికి వచ్చిన మోహన్ తండ్రి కన్నీరు చూసి.

"ఏమీ లేదురా! ఆనందబాష్పాలు" అని మాత్రం అనేసి, చిరునవ్వు పెదాలపై చిందులాడిస్తూ, కళ్ళు ఒత్తుకున్నాడు ప్రసాదరావు. మోహన్ నవ్వుకుంటూ లోపలికి పోయాడు.

కొడుకును యేవిధంగానూ గాయపర్చడం ప్రసాదరావుకి యిష్టంలేదు. ★